తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్నం నాగరాజు

జాతీయ దిన పత్రిక

RNI . TELTEL / 2022 / 83463

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
23 నవంబర్ 2025
సంపుటి 96
సంచిక 3
పేజీలు 8
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


# తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో అంతటి చైతన్యవంతులు - రేవంత్ రెడ్డి



- అందెశ్రీ సంతాప సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కవులు, కళాకారులు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్న ముఖ్యమంత్రి
- తెలంగాణ ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని వ్యాఖ్య

తరంగాలు, డెస్క్, నవంబర్ 22 : తెలంగాణ ప్రజలు చూడటానికి ఎంత అమాయకంగా కనిపిస్తారో, అంతటి చైతన్యవంతులని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన ప్రముఖ రచయిత అందెశ్రీ సంతాప సభలో ఆయన ప్రసంగిస్తూ, తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. వారిచ్చిన స్ఫూర్తితోనే తెలంగాణ కల సాకారమైందని ఆయన అన్నారు. అందెశ్రీ ఎన్నడూ బడికి వెళ్ళకపోయినా 'జయజయహే తెలంగాణ' వంటి అద్భుతమైన గేయాన్ని రచించారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో అందెశ్రీ పాట లేని సభ ఒక్కటి కూడా జరగలేదని ఆయన అన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారిని విస్మరించే ప్రయత్నం జరిగిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కవి రాసే పెన్నులపై మన్ను కప్పితే, అవి గన్నులై మొలకెత్తుతాయని, మీ గడీలను కూల్చివేస్తాయని ఆయన హెచ్చరించారు. తెలంగాణ గడ్డపై ప్రజలు అహంకారాన్ని, ఆధిపత్యాన్ని ఏ పరిస్థితుల్లోనూ సహించరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎన్ని వజ్రాలున్నా కోహినూర్ వజ్రం ప్రత్యేకమైన విధంగానే, కవులు ఎంతమంది ఉన్నా అందెశ్రీ ప్రత్యేకమని రేవంత్ రెడ్డి అన్నారు.

## 5 లక్షల కోట్ల విలువైన భూమిని 4,500 కోట్లకే విక్రయించాలని చూస్తున్నారు - హరీశ్ రావు

- రూ.4 లక్షల 95 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారని ఆరోపణ
- విక్రయానికి పెట్టిన భూమి 4,740 ఎకరాలు కాదని, 9,298 ఎకరాలు అన్న హరీశ్ రావు
- పరిశ్రమలకు ఇచ్చిన భూములను బహుళ అవసరాలకు ఎలా వినియోగిస్తారని ప్రశ్న



వివరాలు 2 లో..

## ఇసుక అక్రమ రవాణా కోసం చెక్ డ్యామ్ కూల్చివేత

- పెద్దపల్లి జిల్లాలో చెక్ డ్యామ్ కూల్చివేత
- ఇసుక అక్రమ రవాణా కోసమే ఈ చర్యగా అనుమానం
- రూ.23 కోట్లతో ఇటీవలే నిర్మించిన డ్యామ్ ధ్వంసం
- మూడు ప్యానెళ్లకు నష్టం వాటిల్లినట్లు అధికారుల వెల్లడి



వివరాలు 2 లో..




తరంగాలు, డెస్క్, నవంబర్ 22 : తెలంగాణ రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం కీలక మలుపు తిరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి తమపై అనర్హత వేటు పడకుండా ముందే ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై కాంగ్రెస్ అధిష్ఠానంతో చర్చించేందుకే దానం నాగేందర్ ఢిల్లీ వెళ్లారని పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ కేటీఆర్ సహా పలువురు నేతలు స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ ఈ పిటిషన్లపై విచారణ వేగవంతం చేశారు. ఈ నెల 23లోగా వివరణ ఇవ్వాలంటూ స్పీకర్ గురువారం దానం, కడియంలకు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులు అందుకున్న రోజే దానం నాగేందర్ ఢిల్లీకి పయనం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడంతో దానం పార్టీ మారినట్లు స్పష్టమైన ఆధారాలున్నాయి. దీంతో విచారణ కొనసాగితే అనర్హత వేటు తప్పదని భావిస్తున్న ఆయన, అంతకంటే ముందే రాజీనామా చేయడమే మేలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దీనికి బదులుగా తనకు రాజ్యసభ సీటు లేదా ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రివర్గంలోకి తీసుకోవాలని, లేదంటే ఖైరతాబాద్ ఉపఎన్నికలో మళ్లీ తనకే టికెట్ ఇచ్చి, గెలిచాక మంత్రి పదవి ఇవ్వాలనే పలు ప్రతిపాదనలను అధిష్ఠానం ముందు ఉంచినట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు, కడియం శ్రీహరి పరిస్థితి కూడా ఇంచుమించు ఇలాగే ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన తన కుమార్తె కావ్యకు ఆయన బహిరంగంగా మద్దతు పలకడం, నామినేషన్ పత్రాలపై సంతకం చేయడం వంటివి ఆయనకు ప్రతికూలంగా మారాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం స్పీకర్‌ను కలిసిన కడియం శ్రీహరి.. వివరణ ఇచ్చేందుకు మరికొంత గడువు కావాలని కోరారు. కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే దానం రాజీనామా చేస్తారని, కడియం కూడా అదే దారిలో నడిచే అవకాశాలు న్నాయని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# పంచాయతీ ఎన్నికలకు లైన్ క్లియర్..

## రిజర్వేషన్లపై జీవో విడుదల

- గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వ జీవో
- 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు ఖరారు
- రొటేషన్ పద్ధతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లు
- 100 శాతం ఎస్టీ జనాభా ఉన్న గ్రామాల్లో అన్ని స్థానాలు వారికే




తరంగాలు, డెస్క్, నవంబర్ 22 : రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. సర్పంచ్‌లు, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ల విధివిధానాలను ఖరారు చేస్తూ కీలకమైన జీవోను విడుదల చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఉండేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

ప్రభుత్వం జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లను రొటేషన్ పద్ధతిలో అమలు చేయనున్నారు. ఈ పద్ధతి ద్వారా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని అధికారులకు సూచించింది.

ఈ జీవోలో గిరిజన గ్రామాలకు సంబంధించి ఒక ప్రత్యేక నిబంధనను చేర్చింది. వంద శాతం ఎస్టీ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలు అన్నీ ఎస్టీలకే రిజర్వ్ చేయబడతాయని స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులతో పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఘట్టం పూర్తికావడంతో త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# బంగాళాఖాతంలో ఆవర్తనం.. తెలంగాణలో 3 రోజులపాటు వర్షాలు

- పెద్దపల్లి జిల్లాలో చెక్ డ్యామ్ కూల్చివేత
- ఇసుక అక్రమ రవాణా కోసమే ఈ చర్యగా అనుమానం
- రూ.23 కోట్లతో ఇటీవలే నిర్మించిన డ్యామ్ ధ్వంసం



తరంగాలు, డెస్క్, నవంబర్ 22 : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో హైదరాబాద్ సహా తెలంగాణలోని తూర్పు జిల్లాల్లో రాగల మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అయితే, రాష్ట్రంలో చలిగాలుల ప్రభావం అంతగా ఉండకపోవచ్చని ప్రాథమికంగా తెలిపింది. ప్రస్తుతం బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఈ వాయుగుండం కారణంగా అండమాన్ నికోబార్ దీవులకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికలు జారీ చేసింది. నవంబర్ 24, 25 తేదీల్లో అక్కడ గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని పేర్కొంది. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, నవంబర్ 23 వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించింది. పోర్ట్ బ్లెయిర్ పోర్టులో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరికను జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. అలల ఉధృతి కారణంగా పర్యాటకులు, బోట్ల యజమానులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.

# ఖమ్మం- వరంగల్ జాతీయ రహదారి విస్తరణకు గ్రీన్ సిగ్నల్



ఖమ్మం నవంబర్ 22 తరంగాలు : వరంగల్-ఖమ్మం జాతీయ రహదారి - 563 విస్తరణ పనులకు కేంద్రం నిధులు మంజూరు చేసింది. భారత్మాల ప్రాజెక్టులో భాగంగా రహదారిని నాలుగు లైన్లుగా మార్చేందుకు రూ.2,484 కోట్లు కేటాయించారు. జగిత్యాల-కరీంనగర్-వరంగల్ సెక్షన్లో ట్రాఫిక్ భారాన్ని తగ్గించేందుకు జంక్షన్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాట్లు చేపడుతున్నారు. పనులు త్వరలో ప్రారంభమయ్యే అవకాశముండగా, పూర్తి అయితే వరంగల్-ఖమ్మం ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది.

# అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ ( భిక్ష )కార్యక్రమం






చర్ల, నవంబర్ 22, తరంగాలు : చర్ల మండలంలోని కుదునూరు గ్రామంలో గురుస్వామి సిద్ధి మల్లికార్జున స్వామి ఇంటి వద్ద సుమారు చర్ల మండలంలో అయ్యప్ప మాల దీక్ష తీసుకున్న స్వాములందరికీ అన్నప్రసాద వితరణ దీక్ష కార్యక్రమం శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి చర్ల మండల నలుమూలల స్వాములందరూ పాల్గొన్నారు. మల్లికార్జున స్వామి ఇంటివద్ద పటం పూజ నిర్వహించి చర్ల, తేగడలో వెలిసినటువంటి శ్రీ అయ్యప్ప స్వామి గుడి కమిటీ గురువులు కిషోర్ స్వామి హిమగిరి స్వామిల చేతుల మీదుగా పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం సుమారు రెండు వందల మంది అయ్యప్ప స్వాములకు,భవానీలకు అన్నప్రసాద దీక్ష కార్యక్రమం ప్రారంభించారు.ఆ గ్రామం అంతా అయ్యప్ప నామస్మరణలతో మారుమ్రోగింది. చర్ల పరిసర ప్రాంతాల స్వాములు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా కోసం

## చెక్ డ్యామ్ కూల్చివేత



మొదటిపేజీ తరువాయి ..

తరంగాలు, డెస్క్, నవంబర్ 22 : పెద్దపల్లి జిల్లాలో ఇసుక మాఫియా బరితెగించింది. అక్రమ రవాణాకు అడ్డుగా ఉందని భావించి, ఏకంగా ఓ చెక్ డ్యామ్‌నే కూల్చివేసింది. ఓదెల మండలం గుంపుల గ్రామం వద్ద మానేరు వాగుపై ఇటీవలే నిర్మించిన ఈ చెక్ డ్యామ్‌ను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. ఈ ఘటన నిన్న రాత్రి జరిగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు.

విషయం తెలుసుకున్న నీటిపారుదల శాఖ అధికారులు ఈ ఉదయం ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. దుండగుల దాడిలో చెక్ డ్యామ్‌కు చెందిన మూడు ప్యానళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని గుర్తించారు. దీంతో డ్యామ్‌లో నిల్వ ఉన్న నీరంతా వృథాగా దిగువకు ప్రవహిస్తోంది.

వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలించేందుకే దుండగులు ఈ దుశ్చర్యకు పాల్పడి ఉంటారని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ప్రభుత్వం ఇటీవలే రూ.23 కోట్లకు పైగా వ్యయంతో ఈ చెక్ డ్యామ్‌ను నిర్మించింది. రైతుల ప్రయోజనాల కోసం నిర్మించిన ప్రభుత్వ ఆస్తిని కొందరు స్వార్థం కోసం ధ్వంసం చేయడంపై స్థానికంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఘటనపై అధికారులు విచారణ చేపట్టారు.

# 5 లక్షల కోట్ల విలువైన భూమిని 4,500 కోట్లకే విక్రయించాలని చూస్తున్నారు - హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి

తరంగాలు, డెస్క్, నవంబర్ 22 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల విలువైన 9,298 ఎకరాల భూమిని రూ.4,500 కోట్లకు విక్రయించాలని చూస్తున్నారని, దీని ద్వారా రూ.4 లక్షల 95 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. విక్రయానికి పెట్టిన భూమి 4,740 ఎకరాలు మాత్రమేనని మంత్రి శ్రీధర్ బాబు చెబుతున్నారని, కానీ వాస్తవానికి ఆ భూమి 9,298 ఎకరాలుగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై బహిరంగ చర్చకు సిద్ధమని మంత్రికి సవాల్ విసిరారు. పారిశ్రామిక అవసరాల కోసం 50-60 ఏళ్ల కిందట కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఆజామాబాద్ పారిశ్రామిక భూములను క్రమబద్ధీకరించినప్పుడు అధికంగా వసూలు చేయాలని చట్టం చేశామని తెలిపారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 శాతానికే భూములను అప్పగించాలని చూస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రూ.5 లక్షల కోట్లు రావాల్సిన భూములకు రూ.5 వేల కోట్లు మాత్రమే ఎలా వస్తాయని ప్రశ్నించారు. రెండు సంవత్సరాల బడ్జెట్‌కు సరిపడా నిధులు వచ్చే నిర్ణయాన్ని ఏకపక్షంగా తీసుకోవడం సరికాదని అన్నారు. మంత్రి మండలి, అసెంబ్లీలో చర్చించకుండా ఇలాంటి నిర్ణయం ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. లక్షల కోట్ల విలువైన భూములను ఆగమేఘాల మీద ఎలా అప్పగిస్తారని నిలదీశారు. ఈ భూములను వేలం వేస్తే రూ.5 లక్షల కోట్లు వస్తాయని ఆయన అన్నారు. ప్రభుత్వ అవసరాలకు కూడా భూమి లేకుండా ఎలా విక్రయిస్తారని నిలదీశారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు పంపించాలని నిర్ణయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రీన్ ఇండస్ట్రీలను కూడా పంపిస్తోందని ఆరోపించారు. పరిశ్రమలకు ఇచ్చిన భూములను బహుళ అవసరాలకు ఎలా అనుమతిస్తారని ప్రశ్నించారు.

# స్థానిక ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతున్న ఎస్ఈసీ.

## - ఎన్నికలపై మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలకు లేఖలు




అమరావతి నవంబర్ 22 తరంగాలు : ఏపీలోని 175 నియోజకవర్గాల్లోని ఓటర్ల జాబితాను ఈసీ నుంచి తీసుకున్న రాష్ట్ర ఎన్నికల సంఘం. ఓటర్ల జాబితాను సిద్ధం చేసే పనిలో ఎస్ఈసీ.. రిజర్వేషన్ల ఖరారు తర్వాత నోటిఫికేషన్ ఇచ్చే యోచనలో ఎస్ఈసీ. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ఇప్పటికే పార్టీ క్యాడర్‌ను సిద్ధం చేస్తున్న రాజకీయ పార్టీలు. ఎన్నికల నిర్వహణ కోసం ఎస్ఈసీ వద్ద 1.20 లక్షల బ్యాలెట్ బాక్సులు.. అదనంగా లక్ష బ్యాలెట్ బాక్సులు తెప్పించే ఆలోచనలో ఎస్ఈసీ. ఎన్నికల కోసం పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ నుంచి అదనపు సిబ్బందిని ఇవ్వాలని కోరనున్న రాష్ట్ర ఎన్నికల సంఘం. వైసీపీ హయాంలో 2021 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు.. వచ్చే ఏడాది ఏప్రిల్ 2న ముగియనున్న గ్రామ పంచాయతీల పదవీ గడువు. వచ్చే ఏడాది మార్చి 17న ముగియనున్న మున్సిపాలిటీల గడువు.. 2026 సెప్టెంబర్ 3, 4 తేదీల్లో ముగియనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీల గడువు. పంచాయతీల విలీన ప్రక్రియకు ఈ నెలాఖరుకల్లా క్లియరెన్స్ వచ్చే ఛాన్స్.

# ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో

## వ్యక్తిత్వ వికాసం- వృత్తి మార్గదర్శకంపై అవగాహన కార్యక్రమం



ప్రొద్దుటూరు, నవంబర్ 22 తరంగాలు : స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల్లో శనివారం వైయస్సార్ కడప జిల్లా స్టెప్ ఆధ్వర్యంలో "వ్యక్తిత్వ వికాసం వృత్తి మార్గదర్శకం" అనే అంశంపై అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించడం, భవిష్యత్తు వృత్తి అవకాశాలపై మార్గనిర్దేశం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ఉద్యోగి, సామాజికవేత్త గుణశేఖర్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం అనేది భవిష్యత్తులో విజయం సాధించేందుకు కీలకమని, మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సానుకూల దృక్పథం, సమయపాలన, నాయకత్వ గుణాలు వంటి అంశాలు ప్రతి విద్యార్థి అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసం కూడా తీరని అవసరమని చెప్పారు. ప్రతి విద్యార్థి తన బలాలు - బలహీనతలను గుర్తించుకొని వాటిని మెరుగు పర్చుకునే దిశగా నిరంతరం కృషి చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ పాలెం గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ కెరీర్‌ను సరైన దిశలో నిర్మించుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. టెక్నికల్ విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెడితే పరిశ్రమల్లో అవకాశాలు మరింత విస్తృతవ-ంవుతాయని చెప్పారు. కాలేజీ తరఫున స్టెప్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభ్యున్నతికి మరిన్ని ప్రాయోజక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కడప జిల్లా స్టెప్ సి.ఈ.ఓ సుబ్బరాయుడు, ప్రభుత్వ పాలిటెక్నిక్ విభాగాధిపతులు, బోధన సిబ్బంది, అన్ని బ్రాంచ్‌ల మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత విద్యార్థులు సందేహాలు అడిగి, నిపుణుల నుండి సూచనలు పొందారు.

# రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను నిలిపి వేయాలి


## - రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి. బొంతు రాంబాబు






మధిర నవంబర్ 22 తరంగాలు : మధిర స్థానిక వ్యవసాయ మార్కెట్ ఎదుట కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు కార్మిక వ్యతిరేక చట్టాలు అమలును వ్యతిరేకిస్తూ తెలంగాణ రైతు సంఘం సిఐటియు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి రైతుల కార్మికుల హక్కులను హరిస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ సాధారణ ప్రజల యొక్క ఆర్థిక పరిస్థితులను రోజురోజుకు దిగజారుస్తూ కార్మిక వర్గానికి అండగా ఉండే కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి కార్మికులను యజమానులు దగ్గర హక్కుల కోసం బిక్షం ఎత్తుకునేలా కుట్ర జరుగుతోందని అన్నారు. కార్మిక వర్గం రైతాంగం వ్యవసాయ కూలీలు సంఘటితంగా పోరాడి తమ హక్కులు పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు మాట్లాడుతూ పేద ప్రజలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టాలను వెంటనే రద్దు చేసి కార్మిక వర్గానికి రైతాంగానికి హక్కులు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నరసయ్య జిల్లా ఉపాధ్యక్షులు తేలపోలు రాధాకృష్ణ సంఘ నాయకులు మంద సైదులు రైతు సంఘం మండల కార్యదర్శి మందడపు ఉపేంద్ర రావు సిఐటియు జిల్లా నాయకులు పడకండి మురళి కన్వీనర్ అన్నం వెంకయ్య నామాల శ్రీను నాయుడు శ్రీరాములు బాజినేని వెంకట నరసయ్య పెంటి వెంకట్రావు కార్మిక సంఘా రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పర్మినెంట్ అగ్రికల్చర్ అధికారిని నియమించాలి కోరుకొప్పుల నాగేష్ గౌడ్ - బిజెపి మండల అధ్యక్షులు







జఫర్గడ్ ప్రతినిధి, నవంబర్ 22, (తరంగాలు) : మండలం లోని ప్రభుత్వ కార్యాలయలలో కొన్ని శాఖలలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది రైతుల నుండి కొన్ని ఫిర్యాధులు రావడం తో ఏ ఓ కార్యాలయం కి వెళ్లడం జరిగింది. మేము 11:30 కి వెళ్లాడం జరిగింది అప్పటికి కూడా ఇంకా కార్యలయం తలుపులు మూసి ఉన్నాయి. సంబంధిత అధికారులు కూడా ఎవరు రాకపోవడం గమనార్హం మండలం వ్యాప్తం గా పంట నష్టం అంచనా వేయడం లో అధికారులు విఫలం అయ్యారు. అధికారులు కూడా ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా ప్రజా ప్రతినిధుల కోసం పనిచేస్తున్నారు. మొక్కు బడిగా రైతు ప్రయోజన కార్యక్రమాలకు అధికారులు హాజరు కావడం వాళ్ళ రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న అనేక కార్యక్రమలను ప్రజలకు తెలియచేయడం లో చాలా వరకు ఏ ఓ అధికారులు అలసత్వం చూపిస్తున్నారు. కేంద్ర సహకారం సబ్సిడీ తో అదిస్తున్న డ్రోన్ లు డ్రిప్ లు మల్చింగ్ పందిరులు ఎక్కడ కూడా రైతులు ఉపయోగించినట్టు లేదు రైతుల ప్రయోజనం కోసం మాత్రమే అగ్రికల్చర్ కార్యాలయం ఉంది అని అధికారులు గుర్తుంచుకోవాలి. ఇలాగే ఉంటే కలెక్టర్ కి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో ఫిర్యాదు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల మండల కన్వీనర్ మారేపల్లి రవి, బూత్ అధ్యక్షులు కోతి భాస్కర్, పాల్గొనడం జరిగింది

# విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి

## - మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి





పర్వతగిరి,(నవంబర్22) తరంగాలు : మండల కేంద్రంలోని విస్డం పాఠశాలలో జరిగిన స్వయం పరిపాలన దినోత్సవానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి మరియు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు, క్రమశిక్షణ, ఉన్నత విలువలు నేర్చుకొని, విద్య నేర్పిన గురువులకు,తల్లిదండ్రులకు ఆనందం కలిగిస్తూ, దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అనుమాండ్ల దేవేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు ఉన్నత విలువలు, సాంస్కృత కార్యక్రమాలలో భాగంగా పాఠశాలలో ప్రతి సంవత్సరం వివిధ కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులను ఉన్నత స్థానంకు ఎదిగేటట్లు చేస్తున్నామని అన్నారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవం లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ముఖ్యఅధితులు మెమెంటోలు బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు, జయరావు, పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాస్, సుధాకర్, ఉపాధ్యాయునికి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మానుకోట రైల్వే ప్రాజెక్టు తరలిపోతున్న పట్టించుకోని ప్రజా ప్రతినిధులు

- మానుకోటకు మంజూరైన రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపోను వేరే ప్రాంతానికి తరలించే కుట్రలను అడ్డుకుందాం.
- సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించిన మజీద్ పాన్ షాప్ నిర్వాహకులు.



మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్. 22, తరంగాలు : మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు మజీద్ పాన్ షాపు నిర్వాహకుల ఆధ్వర్యంలో మహబూబాబాద్ కు రైల్వే శాఖ మంజూరు చేసిన రైల్వే మెగా మైంటెనెన్స్ డిపోను వేరే ప్రాంతానికి తరలించే కుట్రలు జరుగుతున్నాయనే వార్తలు ప్రముఖంగా రావడంతో ప్రాజెక్ట్ సాధన కోసం అన్నివర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మేధావులు నడుం బిగించాలని మహబూబాబాద్ పట్టణంలోని మజీద్ పాన్ షాప్ నిర్వాహకులు ఆవిష్కరించిన కరపత్రం విడుదల చేయడం జరిగింది. మహబూబాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి రైల్వే ప్రాజెక్టు ఎంతో దోహదం చేస్తుందని ఎంఏ ఫరీద్, ఎంఏ వహీద్ లు పేర్కొన్నారు. మానుకోట కు మంజూరైన రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో 908. కోట్ల రూపాయలను స్టేషన్ ఘనపూర్ ప్రాంతానికి తరలి వెళ్తుందనే ప్రచారం విస్తృతంగా జరుగుతుందని వారన్నారు. రైల్వే ప్రాజెక్టు మానుకోట నుండి అన్యాయంగా తరలిపోకుండా అడ్డుకోవాలని ఈ ప్రాంత ప్రజా ప్రతి నిధులను మహబూబాబాద్ ఎంపీ, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాలు, మహబూబాబాద్ జిల్లా ప్రజానీకం మొత్తం రైల్వే ప్రాజెక్టు కోసం కృషి చేయాలని సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఏ ఫరీద్, ఎంఏ వహీద్, కుర్ర మహేష్, విష్ణు, శ్రీనివాస్, రాము, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిపై తక్షణమే కేసు నమోదు చేయాలి

- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్



నర్సంపేట, నవంబర్ 22, తరంగాలు : నర్సంపేట మండలంలోని ముత్యాలమ్మ తండా గ్రామం ఏజెన్సీలో 1/70 చట్టం పిసా చట్టం అమలులో ఉన్నది. చట్టాలకు వ్యతిరేకంగా మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిపై తక్షణమే కేసు నమోదు చేయాలని, ఐటిడిఏ పిఓ ఏటూరునాగారం తక్షణమే స్పందించాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం పరిధిలోని ఏజెన్సీ గ్రామమైన ముత్యాలమ్మ తండా శివారు కు సంబంధించిన భూములపై కన్నువేసిన మట్టి మాఫియా తక్షణమే నిలిపివేయాలి. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల భూములలో గిరిజనేతరులు ఎటువంటి తవ్వకాలు చేసిన అక్రమ నిర్మాణాలు చేసిన ఆ ప్రాంతంలోని గ్రామ ప్రజల తీర్మానం మేరకు మాత్రమే జరగాలి కానీ అక్కడ చట్టాలను తుంగలో తొక్కి ఏదేచ్ఛగా మట్టిని పట్టణాలకు తరలిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలు నిబంధనలు ఎన్ని ఉన్నా అధికార అహంకారంతో ఆ ప్రాంతంలో ఉన్నటువంటి అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ఎస్సార్ ఎస్పీ కెనాల్ కట్టను తవ్వి మట్టి తీసుకెళు న్నారు. దీనిపై ఎస్సారెస్పీ డి సుదర్శన్ రావు సమాధానం చెప్పాలి. అవినీతికి పాల్పడి అక్రమంగా కెనాల్ కట్టను తవ్విస్తున్నారు. తక్షణమే ఆపాలని ఈ అక్రమ దందాపై జిల్లా కలెక్టర్ స్వయంగా సందర్శించి తక్షణమే ఆ ప్రాంతంలో జరుగుతున్నటువంటి మట్టి మాఫియాను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నా ఓ ఈ ప్రాంతంలోని ఎమ్మార్వో ఆర్డీవో ల అండదండలతో సహకరంతో ఏజెన్సీ ప్రాంతం నుండి అక్రమంగా మట్టి పట్టణాలకు తరలిస్తున్నరు. అందుకుని మట్టి తరలించకుండా ఆపవలసిన బాధ్యత జిల్లా కలెక్టర్,ఆర్ డి ఓ గార్లపై ఉన్నది తక్షణమే మట్టి మాఫియాను అరికట్టకపోతే లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో భారీ ఎత్తున రాస్తారోకో ధర్నాలు ఆందోళన కార్యక్రమాలు వందలాదిమంది గిరిజనులతో చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జాటోత్ బండారం నాయక్, జాటోథ్ బాలాజీ నాయక్, లూణావథ్ శ్రీనివాస్ నాయక్, నునావత్ పవన్ నాయక్, లాకావత్ బాబ్జి నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన కాంగ్రెస్, సిపిఎం, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.





జఫర్గడ్ ప్రతినిధి, నవంబర్ 22, (తరంగాలు ) : మండలం కునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్, సిపిఎం, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేంద్రంలో నరేంద్ర మోదీ అమలు చేస్తున్న అభివృధి సంక్షేమ పథకాలకు మరియు నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతానికి,పార్టీ సంస్థాగత నిర్మాణానికి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కాంటెస్టేడ్ ఎమ్మెల్యే, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు చేస్తున్న కృషికి ఆకర్షితులై ఎస్సీ మోర్చా జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఇల్లందుల సారయ్య,బూత్ అధ్యక్షులు తీగారపు బుచ్చయ్య,కుక్కల కొమురయ్య, ముచ్చ యాదవ రెడ్డి,గడ్డం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పెరుమాండ్ల వెంకటేశ్వర్లు గారి సమక్షంలో సుమారు 50 మంది బీజేపీ లో చేరారు. వారికి బిజెపి కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించి, రానున్న స్థానిక ఎన్నికలలో బిజెపి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బిజెపిలో చేరిన వారిలో సకినాల కొమురెల్లి,దాట్ల మారయ్య, సకినాల పరశురాములు,పల్లపాటి సమ్మిరెడ్డి, సుతారి కుమార్, నీల సంపత్, ఎండి మొయినుద్దీన్,ఎన్నం రాజిరెడ్డి, నస్కూరి పెద్ద యాదగిరి, కోట కుమార్, పసునూరి బద్రి, సకినాల రాజకుమార్, సుతారి సోమన్న, ఇల్లందుల అజయ్, శాస్త్రబోయిన ఆంజనేయులు, సకినాల శివకుమార్, ఆనుమాల కుమార్, బుల్లె యాదగిరి, శాస్త్రబోయిన సుధాకర్, బుర్ర సారయ్య, ముక్కెర రమేష్, యాదనాల నర్సయ్య, కలకోట్ల కొమురయ్య, పెద్దపల్లి కుమార్,పెద్దపల్లి సంపత్, సిలువేరు ఉపేంద్ర, చిర్రబోయిన గోపాల్, చాగంటి కొమురయ్య, వేముల రాములు, ఇల్లందుల నరసయ్య(రొండ),చిర్రబోయిన సహదేవులు, సుతారి సోమన్న,సుతారి కుమారస్వామి,ఎర్రోళ్ల నాగరాజు,ఇండ్ల కుమార్, చెక్క ఐలయ్య, పారుపల్లి వీరేశం, ఓరుగంటి సతీష్, కోట రాజయ్య, బుల్లె దుడయ్య, గడ్డం అరవింద్,కందుల ఐలయ్య తదితరులు ఉన్నారు.

# పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్

- పంట నమోదు సమగ్ర ఎరువుల యజమాన్య పత్రములు రైతులకు అందజేత





కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్ 22, తరంగాలు : శనివారం కేసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాలను మహమూద్ పట్నం, కేసముద్రం విలేజ్, కలవల గ్రామాలలో వానాకాలం 2025 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ సొసైటీ అధ్యక్షులు డికొండ వెంకన్న అధ్యక్షతన ప్రారంభోత్సవం చేయడం జరిగింది,ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం మహబూబాబాద్ శాసనసభ్యులు మరియు కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, చేతుల మీదుగా వ్యవసాయ శాఖ మరియు సహకార సంఘం ఆధ్వర్యంలో తయారుచేసిన పంట నమోదు మరియు సమగ్ర ఎరువుల యాజమాన్య పత్రాలను ప్రారంభోత్సవం చేసి రైతులకు అందజేయడం జరిగింది, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ వానాకాలం సీజన్లో రైతులు, పడినటువంటి ఇబ్బందులు రైతులకు కలవకుండా ఈ యాసంగి సీజన్ నుంచి యూరియా మరియు ఇతర ఎరువులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రైతులకు ఈ యొక్క కార్డు ఉపయోగపడుతుందని, పంటల నమోదు మరియు రైతులకు కావలసిన ఎరువుల వివరాలు ఈ కార్డులో పొందపరుస్తాయని, రైతుల పంటలకు అనుగుణంగా యూరియా మరియు ఇతర ఎరువులను ఈ కార్డు ద్వారా విడతల వారీగా తమకు కావలసినటువంటి ఎరువులను తీసుకోవచ్చని, పంట నమోదు మరియు మార్కెటింగ్ కూడా సులభంగా చేసుకోవచ్చని, విస్తీర్ణం వారీగా పంటల వారీగా, ఈ పత్రంలో ఈ పత్రంలో, పొందుపరచడం మండల కేంద్రంలోని మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా గాని, ఆగ్రో రైతు సేవ కేంద్రాల ద్వారా గాని, ప్రైవేటు దుకాణాల వద్ద గాని, ఎరువులను పొందవచ్చని వారు వివరించారు, రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లాలో ఈ యొక్క పంట నమోదు మరియు సమగ్ర ఎరువుల యాజమాన్య పత్రాన్ని మన మహబూబాబాద్ జిల్లా నుంచి ప్రారంభించడం జరిగిందని, వారు తెలియజేశారు, పంటలకు కావలసిన మోతాదులో ఎరువులను వాడి, భూమి ఆరోగ్యాన్ని, మానవుల ఆరోగ్యాన్ని కాపాడాలని, రైతులకు కోరారు , ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేసముద్రం ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ,మార్కెట్ డైరెక్టర్ ఓలం రమేష్ , మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న, పిఎసిఎస్ డైరెక్టర్లు, వ్యవసాయ విస్తరణ అధికారి, వి లావణ్యావి, మండల నాయకులు ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన









వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 22,తరంగాలు : మృతుల కుటుంబాలను కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వర్ధన్నపేట మండలం కట్రియాల గ్రామానికి చెందిన చెంగల కుమార్, రాజు తండ్రి చెంగల రాములు గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం,మృతుడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు.అనంతరం ఐనవోలు మండలం కొండపర్తి గ్రామానికి చెందిన కాజీపేట దర్గా సొసైటీ వైస్ చైర్మన్ మాదాసి బాబు సోదరుడు మాదాసి వెంకట స్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వార్త తెలుసుకున్న కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా వరంగల్ ఉర్సు కరిమాబాద్ కు చెందిన మంద కనకయ్య భార్య మంద పుష్ప లీల ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఈగ మల్లేశం పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రంగశాయిపేట కు చెందిన రాపాక ఉదయమ్మ అనారోగ్యం తో మృతి చెందిన వార్త తెలుసుకొని వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పరామర్శించారు. ఈ కార్యక్రమం లో వరంగల్ మాజీ డిప్యూటీ మేయర్ కక్కే సారయ్య, కరిమిళ్ల సంపత్ రావు, బొమ్మగాని శ్యామ్ గౌడ్, తిరుపతి రెడ్డి, సమ్మయ్య, ఇస్సంపల్లి బాబు,సుధీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.





# యువత క్రీడల్లో నైపుణ్యం సాధించి అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలవాలి







సూర్యాపేట ప్రతినిధి, నవంబర్ 22, తరంగాలు : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించినట్లైతే భవిష్యత్తు ఉన్నత శిఖరాల వైపు ప్రయాణిస్తుందని సూర్యాపేట జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ బైరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా నాగారం మండలం పసునూరు తెలంగాణ మోడల్ కాలేజ్ మరియు స్కూల్స్ నాడు మేరా యువభారత్ సూర్యాపేట జిల్లా వారి సౌజన్యంతో చత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ ఫోర్స్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి పెడితేనే శారీరక మానసిక దృఢత్వాన్ని పెంపొందించే క్రీడలకు సైతం ప్రత్యేకతను ఇవ్వాలని కోరారు.ఈ క్రీడా కార్యక్రమంలో 350 మంది యువతి యువకులు పాల్గొని పురుషులు కు కబ్బడి, రన్నింగ్, షటిల్, మహిళలకు తగ్గఫర్, రన్నింగ్, షటిల్. గెలుపొందిన వారికి ట్రోపి సర్టిఫికెట్ మెడల్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గురి చంద్రబాబు,ఫిజికల్ డైరెక్టర్ మహేష్ , బాలరాజు, సోమసుందర్, రవి, లింగస్వామి, కృష్ణ, నాగరాజు, సాధన, రాధ, విజయలక్ష్మి, హసీనా, తిరుమలా కళాశాల అధ్యాపక బృందం చత్రపతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నవీన్ కుమార్, శివ, పవన్ నరేష్, శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమానికి 50 కేజీల బియ్యం వితరణ

- మానవత్వం చాటుకున్న ఇండియన్ రిపోర్టర్స్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ భైరపాక మహేష్
- అభినంధించిన గ్రామస్థులు



వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 22, తరంగాలు : హనుమకొండ జిల్లా అయినవోలు మండలం గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన దర్శనాల రాజు తండ్రి దర్శనాల వెంకటయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు.అతని దశదిన కార్యక్రమానికి గాను వారి కుటుంబానికి మంచిమనసుతో 50 కిలోల బియ్యాన్ని ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ భైరపాక మహేష్ అందజేశారు. తన వంతు సహాయంగా ఎంతో మందికి ఆర్థిక సహాయం అందించడం వారి మంచి మనసుకి ప్రతీక అని గ్రామ ప్రజలు తెలిపారు. బాధలో ఉన్న కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ శ్రద్ధాంజలి అర్పించిన భైరపాక మహేష్, గ్రామ ప్రజలు, స్థానికులు వెంకటయ్య సేవలను స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

# ఆదర్శ ఆర్టీసీ ఉద్యోగులకు సత్కారం



నర్సంపేట నవంబర్ 22 తరంగాలు : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో పరిధిలో పనిచేస్తున్న ప్రతిభ కనబరిచి డిపో ఆదాయానికి కృషి చేస్తున్న పలువురు ఉద్యోగులను డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి శనివారం ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిపో ఆదాయానికి కృషి చేస్తున్న వీరిని ఆదర్శంగా తీసుకొని మిగతా ఉద్యోగులు కష్టపడి పనిచేసి సంస్థకి మరియు డిపో కి మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అశోక్ ను పరామర్శించిన యాదవ సంఘం నాయకులు



నర్సంపేట నవంబర్ 22 తరంగాలు : జల్లి గ్రామ మాజీ సర్పంచ్ జక్క కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు ఆబోతు రాజు యాదవ్ పులిగిల్ల యాదగిరి ఖానాపురం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లే శ్రీనివాస్ , బుధరావుపేట మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్ కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కుమారుడైన మాజీ ఎంపీపీ అశోక్ తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు కొండ సాంబయ్య ఆబోతు అశోక్ సొసైటీ డైరెక్టర్ ఊడుగుల రాజు బూడిద ముఖేష్ పిండి కుమారస్వామి ఆబోతు రవికుమార్ తో పాటు తదితరులు ఉన్నారు.

# 23,24, వరంగల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా అండర్ 14 ఇంట్రా డిస్ట్రిక్ట్ సెలక్షన్స్ సద్వినియోగం చేసుకోండి

- క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారథి రెడ్డి



మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్. 22, తరంగాలు : మహబూబాబాద్ జిల్లా నవంబర్ 23 24 న వరంగల్ లో జరిగే ఇంట్రా డిస్టిక్ అండర్ 14 సెలక్షన్స్ లో మానుకోట జిల్లా క్రీడాకారులు సద్వినిగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా క్రికెట్ వచ్చేసి అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి ఒక ప్రకటనలో లో మానుకోట జిల్లా క్రీడాకారులు సద్వినిగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి తెలిపారు నేడు అండర్ 14 క్రీడాకారులు 23 24న వరంగల్ కు వెళ్లి సెలక్షన్స్ లో పాల్గొనాలని కోరారు ఈ సందర్భంగా స్థానిక సిద్ధార్థ గౌడ్ లో అండర్ 14 క్రికెట్ క్రీడాకారులకు మేలుకోవాలి నేర్పించారు ఈ సందర్భంగా ఈ సెలక్షన్స్ లో పాల్గొన్న క్రీడాకారులు భవిష్యత్తులో ఎంపికై రాష్ట్ర జాతీయ జట్లకు ప్రాతినిధ్యం వహించేలా తమ యొక్క టాలెంట్ ను మెరుగుపరచుకొని మానుకోట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు గత ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతం నుంచి రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడలకు పంపిస్తున్నట్టు ఈ సెలక్షన్స్ ను కూడా మానుకోట క్రీడాకారులు ఉపయోగించుకొని మంచి పేరు తెచ్చుకోవాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా అండర్ 14 క్రీడాకారులు మరియు కోచ్ మెతుకు కుమార్ వివరాలకు సెల్ 9885267524 సంప్రదించండి.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం ఐక్యత

- ముఖ్య అతిథి మహారాష్ట్ర రాజ్యసభ సభ్యులు డాక్టర్ అనిల్ సుక్దేవరావు బోండే
- మహబూబాబాద్ జిల్లా ఎన్టీఆర్ స్టేడియంలో సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ ను ప్రారంభించిన మహారాష్ట్ర ఎంపీ జిల్లా కలెక్టర్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్.22, తరంగాలు : మహబూబాబాద్ జిల్లా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం నేటికీ ఐక్యతతో ఉందని మహారాష్ట్ర రాజ్యసభ సభ్యులు అనిల్ సుక్దేవరావు బోండే అన్నారు శనివారం మహబూబాబాద్ జిల్లా.ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మై భారత్ ఎన్ఎస్ఎస్ ఎన్సిసి సంస్థల ఆధ్వర్యంలో సర్దార్ఏ150 ఐక్యత పాదయాత్రను ఎన్టీఆర్ స్టేడియం నుండి కోర్టు సెంటర్ వరకు నిర్వహించారు ఈ సందర్భంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి రాజ్యసభ సభ్యులు అనిల్ సుగ్దేరావు బొండే కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్ అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో రెవెన్యూ కె.అనిల్ కుమార్ పూలమాలవేశారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ భారతదేశ భిన్నత్వంలో ఏకత్వం విడివిడిగా ఉన్న భారతదేశంలో ఏకతాటిపై నడిపించిన గొప్ప మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆయన కొనియాడారు భారతీయులమంతా స్వదేశీ వస్తువులనే ఉపయోగించాలని పటేల్ అనుసరించిన దృఢ సంకల్పాన్ని నేటి యువతరం వారి అడుగుజాడల్లో నడవాలని చెడు వ్యసనాలు మరియు డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు అలాగే ఆత్మ నిర్భర్భారత్ ప్రతిజ్ఞ చేయించారు అనంతరం మొక్క నాటి నీరు పోసి జెండా ఊపి పాద యాత్రను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ సూపరిండెంట్ బానోతు దేవిలాల్ డివైఎస్ఓ ఓలేటి జ్యోతి డీఈఓ మదార్ మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ ఎమ్మార్వో రాజేశ్వరరావు డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ ప్రభుత్వంచే నామినేట్ చేయబడ్డ మెంబర్స్ సింగారపు సతీష్ తాడపూర్ణ చందర్ ప్రేమ్ రాయుడు మై భారత్ వాలంటీర్లు బానోతు వీరన్న నాయక్ బాదావత్ సురేష్ నాయక్ వెల్దండ సురేష్ మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ విజయ మహిళా సంఘ సభ్యులు ప్రజా ప్రతినిధులు స-ుమారు1500 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులలకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలి..

- సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు




కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్. 22,తరంగాలు : సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో బీజేపీ మోడీ కార్మిక వ్యతిరేక విధానాల పై నిరసన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం సుదీర్ఘ కాలం పాటు అనేక త్యాగాలు ఆందోళన పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ 8 గంటల పని దినాన్ని 12 గంటలు పెంచి 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగ చేసి కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా మార్చే విధంగా పూనుకుందని అన్నారు. ఈ లేబర్ కోడ్ లు అమలు వల్ల అసంఘటిత రంగ కార్మికులకు చట్ట పరిధిలో లభించే హక్కులు హరించబడతాయి అలాగే లేబర్ కోడులలో వేతనాలు అనే పదానికి కొత్త నిర్వచనం ఇచ్చారు బోనస్ ఇంటి అద్దె అలవెన్స్ రవాణా వైద్యం కమిషన్ మొదలైన ప్రయోజనాలను వేతనాల నిర్వచనం నుంచి మినహాయించారు. దానితో పాటు మొత్తం వేతనంలో ఈ మినహాయింపులు 50 శాతం దాటదని శరత్ విధించారు. గ్రాటివిటీ రిట్రెస్మెంట్ పరిహారాన్ని దీనిలో చేర్చలేదని వాపోయారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాల ద్వారా కార్మికులకు లభిస్తున్న రక్షణ హక్కులు కేంద్రం అమలులోకి తెచ్చి హరించుకపోతే ఉద్యోగం భద్రత కరువవుతుంది కార్మికులు సమ్మె చేయాలంటే 60 రోజులు ముందుగా నోటీసు ఇవ్వాలి. మహిళలు అసంఘటిత రంగంలో పని చేసే కార్మికుల నిర్దిష్ట అవసరాలను పట్టించుకునే. క్లాజు లు ఏవీ లేబర్ కోడులలో లేవు చిన్న చిన్న సంస్థలలో పనిచేసే వారికి సంబంధించి ప్రత్యేకంగా ఎలాంటి రక్షణ చర్యలు సిఫార్సు చేయలేదు పని ప్రదేశంలో మహిళలు ఎదుర్కొంటున్న లింగ వివక్ష అసమానతలు వివరించేందుకు లేబర్ కోడు లలో ఎలాంటి చర్యలు లేవు అసంఘటిత రంగంలో పనిచేసే మహిళలకు ప్రసూతి ప్రయోజనాలు అందే పరిస్థితి లేవు కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో కార్మిక వర్గానికి నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలని, గతంలో ఉన్న కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సోమారపు ఎల్లయ్య. సుంచు కొమురయ్య లింగాడపు యాకయ్య ఎండి అక్బర్ కొంగర కవిత తేళ్ల సంజీవ తాళ్ల వెంకన్న మోరపాక సత్తమ్మ బాదావత్ వీరన్న నూకల సంపత్ దూడపాక కృష్ణ వేల్పుల లక్ష్మి దుర్గం ప్రభాకర్ సుంచు రవి కొమ్ము ప్రమోద్ శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతులను రాజులుగా నిలబెట్టాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్





నల్లబెల్లి,నవంబర్ 22 : తరంగాలు : నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నల్లబెల్లి మండలం ముచ్చింపుల, రంగాపురం, రేలకుంట గ్రామాల మహిళా సంఘాల ప్రతినిధులు ఇస్తారి వాసవి, ఉప్పుల సృజన, వెంగళదాసు మంజుల ఆధ్వర్యంలో, ఏపీఎం సుధాకర్ సమన్వయంతో, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జంగిలి మమత అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. తరువాత జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. అన్నదాతకు అండగా నిలిచే విధంగా తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేసిందని, వరి ధాన్యానికి మద్దతు ధర 2389 రూపాయలతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ ప్రకటించడం రైతులకు పెద్ద సహాయమని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులను రాజులుగా నిలబెట్టాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని శ్రీనివాస్ పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలంటూ సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రజిత బన్న, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దూరి తిరుపతిరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఇస్తారి శేఖర్ గౌడ్, వైనాల అశోక్, నాయకులు ఎర్రబెల్లి రఘుపతిరావు, జిల్లా మునీందర్, జెట్టి రామ్మూర్తి, వెంగళదాసు రమేష్, జంగిలి మోహన్, జంగిలి శంకరయ్య, సిసి సాంబయ్య, ఏఈఓ శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థినిలకు ఘన సన్మానం



నల్లబెల్లి, నవంబర్ 22 : తరంగాలు : నల్లబెల్లి ఉన్నత పాఠశాలలో చదువుతున్న హారిక, మహాలక్ష్మి, అక్షితలు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలైన రన్నింగ్, లాంగ్ జంప్, షాట్‌పుట్‌లలో తొలి మూడు స్థానాలు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన సందర్భంగా పి ఆర్ టి యు టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు ఉడుత రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థినులు ఇదే పట్టుదలతో రాష్ట్రస్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గౌరవం తేవాలని సూచించారు. రాష్ట్రస్థాయికి ఎంపికయ్యేలా మార్గనిర్దేశం చేసిన ఫిజికల్ డైరెక్టర్ శంకరయ్య, ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో పి ఆర్ టి యు టీ.ఎస్ రాష్ట్ర బాధ్యులు లడే రవీందర్, డి.శ్రీధర్ బాబు, పురం బద్రీనాథ్, జిల్లా బాధ్యులు కే.నాగరాజు, శనిగరం శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు ఏ.పద్మజ, బి.ప్రమీల, కే.భారతి, జి.రజిత, బి.మల్లల్ రావు, ఎన్.ప్రశాంత్, ఏ.రాము, బలరాం నాయక్, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వాదం కోసం కృషి చేయాలి

## - ధర్మారావు, రాణా ప్రతాప్ రెడ్డి పిలుపు





నర్సంపేట నవంబర్ 22 తరంగాలు : భారతీయులు అంతా ఐకమత్యంతో ఉండి జాతీయవాదం కోసం కృషి చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మార్తనేని ధర్మారావు మరియు బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి లు పిలుపునిచ్చారు. వందేమాతరం గీతం 150 సంవత్సరాల మహోత్సవ కార్యక్రమాన్ని శనివారం బన్న ప్రభాకర్ అధ్యక్షతన నర్సంపేట పట్టణంలో నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని వరంగల్ రోడ్డు చౌరస్తా లో జాతీయ జెండాలు చేత బోని వందేమాతరం జాతీయగీతం బిజెపి నాయకులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఆలపించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ధర్మారావు మరియు రాణా ప్రతాప్ రెడ్డిలు మాట్లాడుతూ ఆనాడు స్వతంత్ర ఉద్యమం కోసం జాతిని జాగృతం చేయడానికి ఉద్భవించిన వందేమాతరం గీతం ఎంతోమందిని ఉత్తేజపరిచే యువతలో దేశభక్తి నింపి తెల్లవాడిని తరిమికొట్టి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందని ప్రతి వ్యక్తిలో దేశభక్తి నిండి ఉండాలని ఎక్కడున్నా దేశం కోసం భారత సంస్కృతిని కాపాడడం కోసం భారత ఖ్యాతిని ప్రపంచ నలుమూలల వ్యాపింప చేయడం కోసం పనిచేయాలని కోరారు నర్సంపేట నియోజకవర్గం లో జాతీయ వాదాన్ని ముందుకు తీసుకెళ్తూ భారతీయులం అందరం ఐకమత్యంతో ఉండేలా మనం జాతీయవాదం కోసం కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహా రాములు జిల్లా ఉపాధ్యక్షుడు రేసు శ్రీనివాస్ రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ మండల పార్టీ అధ్యక్షుడు తనుగుల అంబేద్కర్ కార్యక్రమ ఇన్చార్జి వనపర్తి మల్లయ్య సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్ శీలం సత్యనారాయణ కుంభం కోమల్ రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదల రామచందర్ సీనియర్ నాయకులు ముఖ్య నాయకులు వివిధ మోర్చాల నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ....

- ఘనంగా అభిషేకాలు,మహా అన్నదాన కార్యక్రమం....








నర్సంపేట డివిజన్ నవంబర్22 ( తరంగాలు) ప్రతినిధి : నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో 25 వ రజతోత్సవ మండల పూజలు ప్రారంభమైన నేపథ్యంలో తొమ్మిదో రోజు అయ్యప్పస్వామి మహాదివ్య పడిపూజ శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. దేవాలయ ప్రధాన స్థల, భవన దాత దోమ కుంట్ల సుమతి సదానందం గురుస్వామి పడిపూజ తాతగా ఉండగా పుష్పాభిషేకం దాత కోగంటి జెసి రామారావు కూతురు కుమారుడు కృష్ణవేణి, వెంకటకృష్ణ, అన్నదాతలుగా బండారి అరవింద్, అక్షయ్, కోగంటి జయశ్రీ రామారావు, జూలూరి జ్యోతి రాజేంద్రప్రసాద్, ప్రతాపని కల్పన సంపత్ లు కుటుంబాల ఆధ్వర్యంలో జరిగాయి. తాంత్రిక పూజారి నంబూద్రి, దేవాలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా వేదమంత్రాలతో నర్సంపేట శ్రీ ధర్మ శాస్త దేవాలయ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, అధ్యక్షుడు సైపా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి,కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా ఆధ్వర్యంలో దేవాలయంలో శ్రీ అయ్యప్పస్వామి పడిపూజను కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం గర్భగుడిలో సుప్రభాతంతో మొదలై గణపతిహోమం కార్యక్రమం, ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అయ్యప్పస్వామికి పడిపూజ, అష్టాభిషేకాలు కళాశాభిషేకాలు చేపట్టగా భక్తులు ఎంతగానో తరించిపోయారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు,గురు స్వాములు, స్వాములు, భజనబృందం, దేవాలయ అర్చకులు, పలువురు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత తమ ప్రతిభను వెలికి తీసి దేశ అభివృద్ధికి అడుగులు వేయాలి - రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్






నల్గొండ ఆర్సీ, నవంబర్ 22,తరంగాలు : చదువులోనే కాకుండా, సంస్కృతి , కళలలు, సాహిత్యం ,పెయింటింగ్ రంగాలలో రాణించాలని, నేటి యువత తమ ప్రతిభను వెలికి తీసి దేశ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో2025- 26 జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను శనివారం ఆయన కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రారంభించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఉత్సవాలను ప్రారంభించారు. యువతను ఉద్దేశించి జె సి మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. యువత శక్తివంతంగా ఉంటే దేశం శక్తివంతంగా ఉంటుందని, మీ భవిష్యత్తును నిర్ణయించి శక్తి మీలోనే ఉందని, స్వామి వివేకానంద బోధనలు ప్రతి యువతలో దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంచుతాయని అన్నారు. గమ్యస్థానం చేరుకునే దాకా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మీలో ఉన్న ఉత్తేజం దేశానికి, శక్తికి ప్రతిక కావాలని,యువత చదువులోనే కాకుండా సంస్కృతి ,కళలలు, సాహిత్య రంగంలో రాణించాలని, వివేకానందుడు ప్రపంచానికి భారతీయ సంస్కృతి, విలువలు, యువత శక్తిని గుర్తు చేసిన మహానుభావుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడ ల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి కాలేజీ ప్రిన్సిపల్ ఉపేందర్, ఒకేషనల్ ప్రిన్సిపల్ రాకేంద్ , నాగార్జున డిగ్రీ ఓపెన్ కళాశాల ప్రిన్సిపల్ బొజ్జ అనిల్ , కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మనిషా సింగ్, బాలు,తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని ప్రారంభించిన వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్



వరంగల్ ప్రతినిధి, నవంబర్ 22,తరంగాలు : నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ రెండవ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో వున్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, అత్యాధునిక పరికరాలతో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని వరంగల్ కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎదైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వేలిముద్రలతో ఇతర సాక్ష్యాధారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన అధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాధమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని. ఈ మొబైల్ వాహనం లో విధులు నిర్వహించేందుకు ఆరుగురు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందజేయడం జరిగిందని సీపీ తెలియజేసారు. ఈ కార్యక్రమం డిసిపి అంకిత్ కుమార్,గుణ శేఖర్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్, శ్రీనివాస్ తో పాటు ఏసీపీ లు, ఆర్. ఐ లు, ఫింగర్ ప్రింట్ ఇన్స్ స్పెక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడలను వెంటనే నిలిపివేయాలి

## - ప్రజాసంఘాలు



పర్వతగిరి, (నవంబర్22) తరంగాలు : మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా రమేష్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక చట్టాల పైన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చాగంటి వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నమిండ్లస్వామి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు,హాజరై మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను సవరించి, వాటిని నేటి నుండి దేశవ్యాప్తంగా అమలులోకి తీసుకొచ్చింది. పెట్టుబడిదారులు,కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా తయారు చేసేందుకే ఈ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని, కార్మికులు సమ్మెలు,సదస్సులు, పోరాటాలు నిర్వహించిన ఏకపక్షంగా నిరంకుశంగా ఆమోదించుకొని అమల్లోకి తీసుకొచ్చారన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడు, సామాజిక భద్రత కోడు,వేతనాల కోడు, వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం వర్కింగ్ కండిషన్ కోడ్ అనే నాలుగు కోడ్ లు ఏర్పాటు చేసి, కార్మికులు సమ్మె చేసే హక్కును కోల్పోయేటట్లు చేయడం జరిగిందని, సమ్మె చేయాలంటే ఆరు నెలల ముందే నోటీసు ఇవ్వాలని, కార్మికులను ఎన్నుకునే విధానంలో శాశ్వత విధానం కాకుండా ఫిక్స్డ్ పే విధానాన్ని తీసుకువచ్చి, దేశంలో శాశ్వత ఉద్యోగాలు లేకుండా చేయడానికి తీసుకొచ్చిన విధానమనీ, ఈ విధానాలు అమలయ్యాక కార్మిక సంఘం పెట్టే హక్కు గాని, సమ్మె చేసే హక్కు గాని, కనీస వేతనాల కోసం నిలదీసే హక్కును కూడా కోల్పోవడం జరిగిందని,వందమంది కార్మికులు ఉంటేనే పిఎఫ్ అమలు చేసే పరిస్థితి ఉందని, పారిశ్రామిక ప్రాంతంలో 300 మంది కార్మికుల లోపు ఉంటే ఏ క్షణాన వారిని తొలగించినా కూడా చట్టబద్ధమైన హక్కులు

# పేదవాడి ఇంటికల కలగానే మిగలనుందా..?

- కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన (కరెంట్) విద్యుత్ అధికారులు కనికరం చూపడం లేదు
- ఇందిరమ్మ ఇల్లు వచ్చి 5 నెలలు పూర్తి అవుతున్న పిల్లర్ గొయ్యి తీసుకోవడానికి నోచుకోలేకపోతున్న ఇంటి యజమాని





బూర్గంపాడు, నవంబర్ 22 తరంగాలు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ భాస్కర్ నగర్ ప్రాంతానికి చెందిన నిరుపేద లైనటువంటి రెండు కుటుంబాల ఆవేదన గుంజ ఆశలి అనే మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దయతో ఇందిరమ్మ ఇల్లు లభించినది కానీ అట్టి ఇంటి నిర్మాణం పనులు చేపట్టేటందుకు పిల్లర్ గొయ్యికి అడ్డంగా ఉన్న కరెంటు స్తంభం గత 5 నెలలుగా విద్యుత్ అధికారులకు అడ్డంగా ఉన్న స్తంభాన్ని తీయించాలని వినతి పత్రం అందించి వేడుకున్న ఎటువంటి స్పందన చూపడం లేదు. విద్యుత్ అధికారులంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న గుంజ ఆశ కుటుంబ సభ్యులు రెక్క ఆడితే కానీ డొక్కాడని ఆ కుటుంబ సభ్యులు ముగ్గురు పిల్లలతో అద్దె ఇంట్లో ఉంటూ అద్దె కట్టుకోలేక అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా ఇంటి నిర్మాణ పనులు చేపట్టకుంటే వచ్చినటువంటి ఇందిరమ్మ ఇల్లు మరలా వెనుతిరిగి పోతుందేమో అని భయపడుతున్న కుటుంబ సభ్యులు. మరో కుటుంబ సభ్యుని ఆవేదన చింతల వెంకట రమణ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం సగం పూర్తి అయిన స్లాబ్ వేసుకునేటందుకు నోచుకోలేక పోతున్నా మంటూ ఆవేదన చెందుతున్నారు. విద్యుత్ తీగలు వారు నిర్మించుకుంటు న్న ఇందిరమ్మ ఇంటి పైనుండి వెళ్లడం వల్ల స్లాబ్ వేయలేకపోతున్నా మంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు విద్యుత్ వారికి తెలియజేసి వేడుకున్నప్పటికీ కనీసం వారిపై జాలి కూడా చూపడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవుడు కరుణించిన పూజారి వరం ఇవ్వకపోవడం అంటే ఇదేనేమో. ఇకనైనా విద్యుత్ అధికారులు పేదవాడి ఇంటికల నిజం చేసేటందుకు వారికి సహకరించినట్లయితే ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అవుతుందని వారి తరఫున విద్యుత్ అధికారులకు విన్నపం చేసుకున్న ఆ వీధి స్థానికులు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం

- ఎమ్మెల్యే డా. భూక్యా మురళి నాయక్
- వేంనూర్ గ్రామంలో 4 కోట్ల వ్యయంతో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన



మహబూబాబాద్,ప్రతినిధి, నవంబర్. 22,తరంగాలు : గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కేవలం స్వ ప్రయోజనాల కోసం కొన్ని పట్టణాలను మాత్రమే అభివృద్ధి చూసుకున్నారు కానీ మారుమూలగ్రామాల్లో ప్రజల అభివృద్ధి మరిచారు...కాబట్టి వీటిని దృష్టిలో పెట్టుకొని రేవంత్ సర్కార్ దేశ అభివృద్ధిలో గ్రామాలే కీలకమని గ్రామాల అభివృద్ధే ముఖ్యమని గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక చొరవ చూపుతున్నారని ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ అన్నారు. మహబూబాబాద్ మండలం వేమునూరు గ్రామంలో నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించబోయే సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేసిన మహబూబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ గతంలో గ్రామాలలో సబ్స్టేషన్ దూరంగా ఉండటం వల్ల విద్యుత్ అంతరాయం ఏర్పడేది దీనివల్ల వృద్ధులు చిన్న పిల్లలకి ఇబ్బందులు ఎగురుతున్నాయి దీనిలో దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో విద్యుత్ అంతరాయం ఉండకూడదని తపనతో మారుమూల గ్రామాలలో సబ్స్టేషన్ నిర్మాణాలు చేపట్టి ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత మన కాంగ్రెస్ పార్టీది ఇప్పటికే గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్తును పేదలకు అందిరిస్తుందంటే అది కాంగ్రెస్ పార్టీనానికి సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట విద్యుత్ శాఖ అధికారులు, మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుల్లెట్ వాహనాల మోడిఫైడ్ సైలెన్సర్లను తొలగించి జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు



ఖమ్మం నవంబర్ 22 తరంగాలు : మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన బుల్లెట్ వాహనాల సైలెన్సర్లను తొలగించి, జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్దత్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే బుల్లెట్ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.కొందరు యువకులు వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి.. వింత శబ్దం, అగ్ని మంట వచ్చే వాటిని అమర్చి, రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడం, ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతున్న నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా శనివారం 20 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకూ తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ. 1,000 జరిమానా విధించారమని తెలిపారు. ఇప్పటికే సుమారు1000 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకు తొలగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఆర్ఐ అప్పలనాయుడు పాల్గొన్నారు.

# అన్నిటికీ నన్ను బాధ్యుడిని చేయొద్దు - ఐబొమ్మ రవి



పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇమంది రవి పోలీసు కస్టడీలో కీలక విషయాలు వెల్లడిస్తున్నాడు. ఐదు రోజుల కస్టడీలో భాగంగా రెండోరోజైన శుక్రవారం సైబర్‌క్రైమ్ పోలీసులు జరిపిన విచారణలో పైరసీ నెట్‌వ-ర్క్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు బయటపడ్డాయి. బెట్టింగ్ యాప్‌ల ద్వారా సంపాదించిన డబ్బుతోనే రవి పైరసీ సినిమాలను కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. విచారణలో తేలిన వివరాల ప్రకారం, రవి తన ఐబొమ్మ వెబ్‌సైట్‌ను బెట్టింగ్ యాప్‌లకు ఒక గేట్‌వేగా ఉపయోగించాడు. వాటి ద్వారా వచ్చిన ఆదాయంతో 'మూవీరూల్స్' వంటి తమిళ, హిందీ పైరసీ వెబ్‌సైట్ల నుంచి కొత్త సినిమాలను పెద్దఎత్తున కొనుగోలు చేశాడు. ఈ లావాదేవీల కోసం క్రిప్టో కరెన్సీని ఉపయోగించినట్లు పోలీసులు నిర్ధారించారు. అంతేకాకుండా, ఈ పైరసీ కార్యకలాపాలను వ్యవస్థీకృతంగా నిర్వహించేందుకు కరేబియన్ దీవుల్లో ఏకంగా ఒక ఆఫీసును ఏర్పాటు చేసి, 20 మంది ఉద్యోగులను నియమించుకున్నట్లు తేలింది. అయితే, రవి విచారణకు పూర్తిగా సహకరించడం లేదని, చెప్పిన విషయాలనే మళ్లీ మళ్లీ చెబుతున్నాడని పోలీసు వర్గాలు తెలిపాయి. తన ద్వారా తెరుచుకున్న వెబ్‌సైట్లను మాత్రమే మూసివేస్తానని, అన్నింటికీ తనను బాధ్యుడిని చేయవద్దని రవి అంటున్నట్లు సమాచారం. రవి కస్టడీలో ఉండగానే 'ఐబొమ్మ వన్'





పేరుతో మరో సైట్ ప్రత్యక్షమవడం, పాత సైట్ 'మూవీరూల్స్'కు రీడైరెక్ట్ కావడం పోలీసులకు సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో రవిపై నమోదైన మరో నాలుగు కేసుల్లోనూ పీటీ వారెంట్ దాఖలు చేసి, మొత్తం నెట్‌వర్క్‌ను ఛేదించాలని పోలీసులు భావిస్తున్నారు.

# ప్రభాస్ 'రెబెల్ సాబ్' సాంగ్ రిలీజ్ నేడే

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ది రాజా సాబ్' సినిమా నుంచి అదిరిపోయే అప్డేట్ వచ్చింది. ఈ చిత్రంలోని తొలి పాట 'రెబెల్ సాబ్' ప్రోమోను చిత్రబృందం శనివారం విడుదల చేసింది. పూర్తి పాటను ఆదివారం (రేపు) రాత్రి 8.11 గంటలకు విడుదల చేయనున్నట్టు ప్రకటించింది. ఈ వార్తతో ప్రభాస్ అభిమానులు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. విడుదలైన ఈ ప్రోమోలో ప్రభాస్ ఎంట్రీ, ఆయన స్వాగ్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సంగీత దర్శకుడు తమన్ అందించిన బీట్స్ పవర్‌ఫుల్‌గా ఉన్నాయి. మారుతి దర్శకత్వంలో ఈ సినిమా పూర్తిస్థాయి మాస్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్నట్టు ఈ ప్రోమో చూస్తే స్పష్టమవుతోంది. "స్వేగ్ %డ% ఎంట్రీ లెవెల్ పాన్ ఇండియా నెం.1" అంటూ మేకర్స్ ఈ ప్రోమోను పంచుకున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు సంజయ్ దత్, బోమన్ ఇరానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న ఈ సాంగ్ ప్రోమో, సినిమాపై అంచనాలను మరింత పెంచింది. 'ది రాజా సాబ్' చిత్రాన్ని 2026 జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



# మ్యూజిక్ కంపెనీని ప్రారంభించిన మంచు మనోజ్






విలక్షణ నటుడిగా తెలుగు ప్రేక్షకుల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మంచు మనోజ్ కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. నటనతో పాటు తనకు ఎంతో ఇష్టమైన సంగీత రంగంలోకి అడుగుపెడుతూ 'మోహన రాగ మ్యూజిక్' పేరుతో ఓ కొత్త సంస్థను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ సంస్థ ద్వారా కొత్త ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు తెలిపారు. మనోజ్‌కు సంగీతంతో ఎప్పటినుంచో బలమైన అనుబంధం ఉంది. గతంలో 'పోటుగాడు' చిత్రంలో ఆయన పాడిన 'ప్యార్ మే పడిపోయానే' పాట పెద్ద హిట్ అయింది. అంతేకాకుండా 'మిస్టర్ నూకయ్య', 'నేను మీకు తెలుసా' వంటి చిత్రాలకు గేయ రచయితగానూ పనిచేశారు. తన కుటుంబ సభ్యుల చిత్రాలకు సంగీత విభాగంలో పనిచేయడమే కాకుండా హాలీవుడ్ చిత్రం 'బాస్మతి బ్లూస్'కు సైతం సంగీత దర్శకుడు అచ్చు రాజమణితో కలిసి పనిచేశారు. ఈ కొత్త సంస్థ పేరు వెనుక కూడా ఒక ప్రత్యేకత ఉంది. తనకూ, తన తండ్రి డా. మోహన్ బాబుకూ అత్యంత ఇష్టమైన 'మోహన రాగం' పేరునే కంపెనీకి పెట్టారు. కొత్త ఆలోచనలతో, ప్రయోగాత్మక సంగీతాన్ని ప్రోత్సహిస్తూ, భారతీయ సంగీతాన్ని అంతర్జాతీయ వేదికపైకి తీసుకెళ్లడమే 'మోహన రాగ మ్యూజిక్' ప్రధాన లక్ష్యమని మనోజ్ పేర్కొన్నారు. ఈ లేబుల్ ద్వారా ఒరిజినల్ సింగిల్స్, వినూత్న మ్యూజిక్ ప్రాజెక్టులు రానున్నాయి. త్వరలోనే ఓ భారీ అంతర్జాతీయ ప్రాజెక్టును ప్రకటించనున్నట్లు ఆయన వెల్లడించారు.

# హీరోయిన్లకు ఎంత టాలెంట్ ఉన్నా దండగే - రాశీ ఖన్నా



టాలీవుడ్ నటి రాశీ ఖన్నా చేసిన కొన్ని వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. సినిమా ఇండస్ట్రీలో హీరోలకు, హీరోయిన్లకు మధ్య ఉన్న ప్రాధాన్యత, గౌరవం విషయంలో నెలకొన్న అసమానతపై ఆమె స్పందించారు. నటీనటుల మార్కెట్ విలువ ఎలా ఉన్నా, సినిమా సెట్స్‌లో మాత్రం అందరికీ సమాన గౌరవం దక్కాలని ఆమె అభిప్రాయపడ్డారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన రాశీ ఖన్నా, "మన దేశంలో చాలా కాలంగా హీరో వర్షిప్ కల్చర్ ఉంది. హీరోలు బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిస్తారని అందరూ నమ్ముతారు. అది నిజమే కావచ్చు, కానీ మార్కెట్ అనేది జెండర్‌పై కాదు, టాలెంట్‌పై ఆధారపడి ఉంటుంది" అని స్పష్టం చేశారు. తెరపై ఎవరికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలనేది వారి మార్కెట్ నిర్ణయిస్తుందని, కానీ సెట్స్‌లో మాత్రం ఆ తేడా చూపించకూడదని అన్నారు. మహిళా నటీమణుల పట్ల ప్రవర్తన, వారికి కల్పించే సదుపాయాలు, ఇచ్చే గౌరవంలో ఎలాంటి వ్యత్యాసం ఉ ండకూడదని ఆమె పేర్కొన్నారు. 'ఊహలు గుసగుసలాడే' చిత్రంతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన రాశీ ఖన్నా, ఆ తర్వాత పలు విజయవంతమైన చిత్రాల్లో నటించారు. మధ్యలో కొంత గ్యాప్ తీసుకుని, బాలీవుడ్‌లో కూడా తనను తాను నిరూపించుకున్నారు. ఇటీవల 'తెలుసు కదా' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న ఆమె, ప్రస్తుతం పవన్ కల్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. ప్రస్తుతం రాశీ ఖన్నా చేసిన ఈ వ్యాఖ్యలపై నెటిజన్ల నుంచి విస్తృత మద్దతు లభిస్తోంది. ఇండస్ట్రీలో మహిళా నటీనటులకు కూడా సమాన గౌరవం ఇవ్వాలంటూ చాలా మంది ఆమె అభిప్రాయంతో ఏకీభవిస్తున్నారు.

# పెళ్లి తర్వాత మరింత స్పీడ్..

## కొత్త ప్రయాణాన్ని మొదలు పెట్టబోతున్న కీర్తి సురేశ్

జాతీయ ఉత్తమ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేశ్ తన కెరీర్‌లో మరో కీలక అడుగు వేయడానికి సిద్ధమవుతున్నారు. నటిగా ఉన్నత స్థాయిలో రాణిస్తున్న ఆమె, ఇప్పుడు దర్శకత్వం వైపు దృష్టి సారించారు. తాను సొంతంగా ఓ స్క్రిప్ట్ రాస్తున్నట్లు తాజాగా వెల్లడించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం ఆమె నటిస్తున్న 'రివాల్వర్ రీటా' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఈ ఆసక్తికర విషయాన్ని బయటపెట్టారు. పెళ్లి తర్వాత హీరోయిన్ల కెరీర్ నెమ్మదిస్తుందనే అభిప్రాయాన్ని కీర్తి సురేశ్ పూర్తిగా మార్చేశారు. వివాహం తర్వాత కూడా వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తాను మహానటిగా వెండితెరపై ఆవిష్కరించిన సావిత్రి కూడా దర్శకురాలు కావడం, ఇప్పుడు కీర్తి కూడా అదే బాటలో పయనించాలని అనుకోవడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నటిస్తూనే దర్శకత్వం చేయడం అంత సులభం కాకపోయినా, ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇదే సమయంలో తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, తన భర్త సినిమాల్లోకి వచ్చే అవకాశం లేదని స్పష్టం చేశారు. "ఆయనకు నటనపై ఆసక్తి లేదు, నాతో నటించే ఛాన్స్ లేదు" అని నవ్వుతూ చెప్పారు. ఇదిలా ఉండగా, ఇటీవల తనను, నటి సమంతను లక్ష్యంగా చేసుకుని వచ్చిన డీప్‌ఫేక్ వీడియోపై కీర్తి ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సైబర్ నేరాల నుంచి మహిళలను కాపాడేందుకు విదేశాల్లో ఉన్నట్లుగా మన దేశంలోనూ కఠినమైన చట్టాలు తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు.



Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO ... indiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com